ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం । 18 । జూలై । 2025 పేజీలు 5



## డ్రగ్స్ , గంజాయి , కల్తీకల్లుపై ఉక్కుపాదం

2




త్వరలోనే స్థానిక సంస్థలు ఎన్నికలకు కసరత్తు

హైకోర్టు ఆదేశాలతో గ్రామాలు నెలకొన్న సందడి

తెలంగాణలో జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

గ్రామా స్థాయిలో పట్టు కోసం ఆశావహుల యత్నం

రిజర్వేషన్ల ఖరారు తర్వాతే స్థానం తీర్చుకోవాలని నేతల భావన

# రిజర్వేషన్లపై ఉత్కంఠ

5

# డ్రగ్స్ ,గంజాయి ,కల్తీకల్లుపై ఉక్కుపాదం

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 17. ప్రజాజ్యోతి** ఐడిఓసి లో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ 10 వ మీటింగ్ లో తీసుకున్న కార్యాచరణ ప్రణాళికను సమీక్షించి భవిష్యత్తు లో చేయవలసిన కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేసినారు.గంజాయి , కల్తీకల్లు వంటి మత్తు పదార్థాలు తాగే వారి అలవాటు మనిపించడం కోసం ఎన్జీవో లు మరియు వైద్య ఆరోగ్య శాఖ సహకారం తో వారిని ఆ అలవాటు నుండి బయట పడే విధంగా చేయాలని కోరారు.అన్ని విద్యా సంస్థలు, విద్యార్థుల కు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు వివరించాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు.జిల్లా అధికారులు అందరూ పూర్తి సహకారం తో కామారెడ్డి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా గా చేయాలని కోరారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ ఎన్డిపిఎస్ చట్టం అమలు చేసేటప్పుడు సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ అధికారులు చట్టం లో ని నిబంధనల ను తుచతప్పకుండా పాటించాలని ,డ్రగ్స్ బారిన పడిన వ్యక్తులను వారి యొక్క ప్రవర్తన, శారీరక లక్షణాలు బట్టి గుర్తించి వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు డి అడిక్షన్ సెంటర్ లో చేర్పించి అదే విధంగా కుటుంబ సభ్యుల సహకారంతో వారిని చైతన్య పరిచి ఆ అలవాటు నుండి బయటపడేలా చేయాలని కోరినారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ , జిల్లా ఎక్సైజ్ అధికారి బి.హనుమంతరావు, డీఈవో రాజు, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి డబ్ల్యు ఓ ప్రమీల,టిజిఎన్ఏబి సీఐ ,వివిధ ఎన్జీవో సంఘాలు పాల్గొన్నారు..

# త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థుల కు సన్మానం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 17. ప్రజాజ్యోతి** గురువారం కమ్మాజీ వాడి శివారులో భూభారతి దరఖాస్తు ఫీల్డ్ వెరిఫికేషన్ పరిశీలించారు వజ్జపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో చర్చించడం జరిగింది. సానిటేషన్ పరిశీలించి సూచనలు చేయడం జరిగింది తర్వాత పద్మాజీ వాడి ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కను నాటారు విద్యార్థులతో ముచ్చటించి త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థుల సన్మానించడం జరిగింది. మధ్యాహ్న భోజనం పరిశీలించారు పంచాయతీ నర్సరీ మొక్కల పంపిణీ తీరును తనిఖీ చేయడం జరిగింది తర్వాత సదాశివ నగర్ గ్రామ పరిధిలో వర్షపు నీటి సంరక్షణ కుంట వద్ద మొక్కలు నాటారు వర్షపు నీటి సంరక్షణ వలన భూగర్భ జలాలు మరియు జీవ వైవిధ్యం పెరుగుదలకు దోహదపడతాయని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ, జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా హౌసింగ్ విజయ పాల్ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం

**ఎమ్మెల్సీ- శ్రీపాల్ రెడ్డి**



**భిక్కనూరు జూలై 17 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని కస్తూర్బా పాఠశాలలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నట్లు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల అధ్యక్షుడు గిరి , మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## బోరు మోటార్‌ను ప్రారంభించిన పల్లె రమేష్ గౌడ్



**పాల్వంచ జూలై 17.(ప్రజా జ్యోతి)** పాల్వంచ మండలంలోని ఫరీద్ పేట్ గ్రామం 4వ,5వ వార్డులలో సుదీర్ఘకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించి పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ సత్వరమే బోరు మోటర్ ను వేయించారు. సమర్థవంతమైన పరిష్కారం లభించింది. ఈ సమస్యను గుర్తించిన వెంటనే, పల్వంచ మండల కాంగ్రెస్ అత్యంత చొరవ చూపి, తాగునీటి సరఫరాకు అవసరమైన బోరు మోటార్ , స్టార్టర్ ఏర్పాటు చేయించడం జరిగింది. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, నిరంతరాయమైన తాగునీటి సరఫరా సాధ్యమైంది. ఆయనకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ కార్యకర్తలు, 5వ వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకత్వంలో ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తయినందు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్య గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిబద్ధతను, సేవాభావాన్ని ప్రతిబింబిస్తుంది.పల్లె రమేష్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను సొంత సమస్యలుగా భావించి, వాటిని వెంటనే పరిష్కరించడం మా బాధ్యత. ఫరీద్ పేట్ గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చడం ద్వారా ప్రజలకు మేలు జరుగతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇంకా కనిపించని పెద్దపులి జాడ?

**రామారెడ్డి జూలై 17 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం నుండి ఆవుపై పెద్దపులి దాడి చేసింది. అనే వార్త మండల కేంద్రంతో పాటు పక్క మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు, పోలీసులు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. వాస్తవంగా జిల్లా ఫారెస్ట్ అధికారి పత్రిక ముఖంగా పెద్దపులి తిరుగుతున్న ఆడవాళ్ళ కోసం అడవిలో డ్రోన్ కెమెరాలతో, ప్రత్యేక ఫారెస్ట్ బృందాలతో పెద్దపులి ఆచూకీని కనిపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఇదే క్రమంలో ఆవుపై పెద్ద పూరి దాడి చేసింది అనే విషయంపై నలుగురిని రిమాండ్ చేసిన విషయం విధితమే అయితే పెద్దపులి సమీప ప్రాంతంలోని అడవిలో ఉందా లేదా అనే కోణంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.


## మండలానికి 78 కొత్త రేషన్ కార్డులు

**నాగిరెడ్డిపేట్,జులై17(ప్రజాజ్యోతి):**నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 78 మంది లబ్ధిదారులకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరయ్యాని తహశీల్దార్ శ్రీనివాస్ రావు తెలిపారు.ఈ సందర్భంగా నేడు ఎమ్మెల్యే ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## సైనికులకు సన్మానం



**రామారెడ్డి జూలై 17 (ప్రజా జ్యోతి)** సదాశివనగర్ మండలం యాచారం గ్రామానికి చెందిన భారత సరిహద్దులో పనిచేస్తున్న ఇద్దరు జవాన్లను బిఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. యాచారం గ్రామానికి చెందిన మలోవత్ రాజేందర్, బానోవత్ నవీన్, లను సన్మానించారు. ఇటీవల పాకిస్తాన్ లో జరిగిన గొడవల లో వీరు సరిహద్దులో తమ ప్రాణాలు అడ్డుపెట్టి దేశ రక్షణ కోసం పని చేశారు. ఏది ఏమైనా దేశ రక్షణ కోసం సేవ చేస్తున్న యువకులకు సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఉత్తునూర్ పాలకేంద్రం అధ్యక్షుడు దొడ్లే నరేందర్ రావు మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ యాచారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంగ్య నాయక్ తాజా మాజీ సర్పంచ్ లతా రమేష్ సజ్జ నాయక్ తండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సక్రు నాయక్ యూత్ అధ్యక్షుడు పరశురాం బలిరాం బాబు సింగ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ సర్వీస్ రోడ్డుకు మరమ్మతులు చేయరూ..

**భిక్కనూరు జూలై 17 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి స్వయంభు సిద్ధ రామేశ్వర స్వామి టెంపుల్ కు వెళ్లే దారి మరమ్మత్తులు చేయించినట్లయితే, శ్రావణమాసంలో భక్తుల రద్దీ దృష్ట్యా రాకపోకలకు అనుకూలంగా ఉంటుందని భిక్కనూరు మండల ప్రజలు ప్రధాన సమస్యగా భావించి,తమ మద్దతును తెలిపారు .అధికారులు ఈ సమస్య పై వెంటనే స్పందించి పరిష్కరించగలరని భక్తులు విజ్ఞప్తి చేశారు .**




## రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు వైష్ణవి ఎంపిక

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూలై 17** తెలంగాణ రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు మహమ్మద్ నగర్ మండలం నర్వ గ్రామ ప్రాథమిక పాఠశాలకు చెందిన వైష్ణవి ఎంపికైనట్లు ఉమ్మడి మండలాల ఎంఈవోలు అమర్ సింగ్, తిరుపతి రెడ్డి గురువారం తెలిపారు. క్రీడారంగంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైష్ణవిని ఎంఈవోలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ కూతురు క్రీడ పాఠశాలకు ఎంపిక అవడంతో ఆనందం వ్యక్తం చేశారు.



## అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

### తహశీల్దార్ శ్రీనివాస్ రావు

**నాగిరెడ్డిపేట్,జులై17(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ శ్రీనివాస్ రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని 498 సర్వే నెంబర్ లో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో యథేచ్ఛగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని సమాచారం రావడంతో ఈ మేరకు ఆ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు,ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 498 సర్వే నెంబర్ యొక్క రికార్డులను పరిశీలిస్తామని,తదుపరి ఆదేశాల జారీ చేసేవరకు ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వద్దని పంచాయితీ కార్యదర్శి కిష్టయ్యకు ఆదేశించారు.అనంతరం 509 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిని పరిశీలించారు.వారి వెంట ఆర్ఐ మహమ్మద్,జూనియర్ అసిస్టెంట్ సాయిలు ఉన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

### ముగ్గురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**నాగిరెడ్డిపేట్,జులై17(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామ శివారులో పేకాటాడుతున్న తొమ్మిది మందిలో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. గురువారం ధర్మారెడ్డి గ్రామా శివారులో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించగా రహస్యంగా తొమ్మిది మంది పేకాటాతుండంగా పోలీసులను చూసి ఆరుగురు వ్యక్తులు పారిపోయారని,ముగ్గురిని పట్టుకొని వారి వద్ద నుంచి 8903 రూపాయల నగదుతో పాటు,తొమ్మిది ద్విచక్ర వాహనాలను,మూడు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# వైద్యుల ఇంకా మెరుగైన సేవలు అందించాలి

### ఎమ్మెల్యే పోచారం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జులై 17.** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి, మాత శిశు సంక్షేమ ఆసుపత్రి నిర్వహణ, పనితీరు పట్ల గురువారం శాసన సభ్యులు, ఆసుపత్రి అడ్వైసరి కమిటీ అధ్యక్షులు పోచారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న చైర్మెన్ కాసుల బాలరాజు , సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విజయ లక్ష్మి ,అడ్వైసరి కమిటీ సభ్యులు, పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు సమావేశంలో పోచారం మాట్లాడుతూ... బాన్సువాడలో 1997 సంవత్సరంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించుకున్నాం ఆస్పత్రి నిర్మించుకున్న తర్వాత ప్రత్యేక శ్రమతో ఆస్పత్రికి మంచి పేరు వచ్చింది కాలక్రమేన అవసరాల నిమిత్తం వందపడకల మాత శిశు సంక్షేమ ఆసుపత్రి కూడా నిర్మించుకున్నాం తెలంగాణ రాష్ట్రంలోనే మాత శిశు సంక్షేమ ఆసుపత్రికి మంచి పేరు వచ్చింది, అవార్డులు వచ్చాయి ఆసుపత్రిలోని సేవల విషయంలో డెలివరీ, ఆపరేషన్, ట్రీట్మెంట్ విషయంలో కానీ వేరే ఇతర ప్రభుత్వ ఆసుపత్రులతో పోలిస్తే మాత శిశు సంక్షేమ ఆసుపత్రి గాని ఏరియా ఆసుపత్రి వైద్యులు సిబ్బంది అద్భుతమైన సేవలందిస్తున్నారు మేము మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అంతేకానీ రోగుల కష్టాల్ని బాధలను తీర్చేది వైద్యులే.. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విజయలక్ష్మి సుదీర్ఘ అనుభవం గల వ్యక్తి కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలో పని చేసిన అనుభవం కల వైద్యురాలు, అలాంటి డాక్టర్ విజయలక్ష్మి నాయకత్వంలో వైద్యులు గాని సిబ్బంది గానీ బాగా పని చేస్తున్నారు ఇంత పెద్ద ఆసుపత్రికి చిన్న చిన్న ఇబ్బందులు రావడం సహజం, అలాంటి ఇబ్బందులను ఎలా అధిగమించాలని చర్చించుకున్నాం ఇదివరకు సూపరిండెంట్ గా పని చేసిన డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో కూడా ఆస్పత్రికి ఎన్నో అవార్డులు వచ్చాయి అడ్వైజరి కమిటీ సభ్యులు లేవనెత్తిన సమస్య అంబులెన్స్ కొరత ఉందని దానికి సంబంధించి కమిషనర్ తో మాట్లాడాను సానుకూలంగా స్పందించారు గత ప్రభుత్వ హయాంలో నా సొంత ఖర్చులు 22 లక్షల రూపాయలతో ఒక అంబులెన్స్ ఇప్పించాను

ప్రైవేట్ అంబులెన్స్ బెడద పోవాలంటే ఇంకొక అంబులెన్స్ అవసరం ఉంది, అడ్వైసరి సభ్యులు సలహా మేరకు ఇంకొక అంబులెన్స్ తెప్పించుకుంటున్నాం ఈ ఆస్పత్రి చాలా పెద్దది, అన్ని ఎం సి హెచ్ ఏరియా ఆసుపత్రి డయాలసిస్తో కలిపితే 230 పడకల ఆసుపత్రి ఇంత పెద్ద ఆసుపత్రికి ఒక ఔట్ పోస్టు పెట్టించమని కమిటీ సభ్యులు అడిగారు దానికి జిల్లా ఎస్పీ కి మాట్లాడగా సానుకూలంగా స్పందించారు ఈ ఆస్పత్రిలో డయాలసిస్ కూడా అందుబాటులో ఉంది వారంలో మూడుసార్లు డయాలసిస్ చేయించుకుంటున్నారు గత ఆరు నెలలలో ఆసుపత్రిలో 348 ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు జరిగాయి, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ మన ఆసుపత్రిలో అందుబాటులో ఉంది పేద ప్రజల దృష్టిలో, నా దృష్టిలో ఈ ఆసుపత్రి ఒక దేవాలయం, డాక్టర్లే దేవుళ్ళు అత్యవసర పరిస్థితిలో ప్రాణాలు కాపాడేది ఎమ్మెల్యేలు,మంత్రులు కాదు డాక్టర్లే ప్రాణాలు కాపాడుతారు అలాంటి డాక్టర్లను గౌరవించుకుందాం ప్రైవేట్ అంబులెన్స సమస్య పోలీసు వారితో మాట్లాడం వారు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

# ఉత్తీర్ణత శాతం పెంపునకు అధ్యాపకులు కృషి చేయాలి

### ఇంటర్ ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న



**నాగిరెడ్డిపేట్,జులై17(ప్రజాజ్యోతి):** విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోశించాలని ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఇంటర్మీడియేట్ ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తనిఖీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో మండలానికి నూతనంగా ప్రభుత్వ కళాశాల ఏర్పాటు కాగా,అధ్యాపకుల కొరత ఉండడం వల్ల పరీక్షలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేక పోయారని,ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభంలోనే అతిథి అధ్యాపకులను కేటాయించి పూర్తి స్థాయి బోధన జరిగేందుకు ఇంటర్ బోర్డు చర్యలు తీసుకుందని,కళాశాలలో ప్రస్తుతం మొదటి సంవత్సరం విద్యార్థులు 75మంది,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 48 మంది ఉన్నారని 10మంది అధ్యాపకులతో ఈ విద్యార్థులకు బోధనా అందిస్తున్నారని,ప్రతి అధ్యాపకుడికి 12 మంది విద్యార్థులను దత్తత తీసుకోని వారిని ఇప్పటినుంచి ఉత్తీర్ణత శాతం పెరిగేలా అధ్యాపకులు కృషిచేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇంజినీరింగ్,డాక్టర్ విద్యలో ప్రవేశాలను ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అందించేలా చర్యలు చేపడుతున్న తరుణంలో ప్రతి విద్యార్థికి లబ్దిచేకూరేలా అధ్యాపకులు విద్యను బోధించాలని,విద్యార్థుల సంఖ్యా తక్కువగా ఉండడంతో రెండు రోజుల్లో 100 కు చేరేలా అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం,కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరేందర్,కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

# మాజీ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటిపై దాడి

**నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి** ఈరోజు మానాల మోహన్ రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో వరంగల్ జిల్లా వాస్తవ్యులు దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి తన అనుచరులతో గుండాలతో అక్రమంగా అనుమతి లేకుండా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంట్లోకి చొరబడి ప్రశాంత్ రెడ్డి కుటుంబ సభ్యుల పైన దాడికి ప్రయత్నించగా అడ్డుకున్న కార్యకర్తల పైన దూషణలు చేస్తూ బూతులు బూతులు తిడుతూ ప్రశాంత్ రెడ్డి ఎక్కడ అంత చూస్తా అంటూ అక్కడ ఉన్న వారి పైన దాడి చేయడం జరిగింది అంతటితో ఆగకుండా దేవేందర్ రెడ్డి గుండాలు ఎమ్మెల్యే ఇంటిలో ఉన్న ఫర్నిచర్ ను ధ్వంసం చేయడం జరిగింది .

వేల్పూర్ గ్రామంలో పోలీసులు ఉత్తర్వుల ప్రకారం సెక్షన్ 163 డిఎన్ఎస్-ఎస్ అమలులో ఉండగా ఎట్లా ఇంట్లోకి చొరబడ్డాడు ఇది పోలీసుల వైఫల్యమా ?లేక అధికార పార్టీకి పోలీసులు కావాలని సహకరిస్తున్నార? ఈ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఎక్కడో వరంగల్లో ఉన్నటువంటి గుండాలు ప్లాన్ ప్రకారం ఎమ్మెల్యే ఇంటి వెనుక నుండి ఇంట్లోకి దూరి వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం కాకుండా అధికారం ఉన్నదని ఆమెతో చూస్తా అని బెదిరించడం దేనికి నిదర్శనం అని అన్నారు ఏదైనా చర్చ అంటే ప్రజాస్వామ్య పద్ధతిలో అడగాలే తప్ప ఇలా ఇంట్లోకి చొరబడి దాడులు చేయడం ఎంతవరకు చదవమని హెచ్చరించారు మరియు ప్రతిపక్ష ఎమ్మెల్యే అయినటువంటి మాజీ మంత్రివర్యులు మూడుసార్లు ఎమ్మెల్యే గెలిచిన ప్రశాంత్ రెడ్డి గారి కుటుంబ సభ్యుల పైన దాడికి యత్నించారు అంటే ఇక ఈ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో సామాన్య ప్రజలకు ఎటువంటి రక్షణ అందుతుందో అర్ధమవుతుందన్నారు వెంటనే దేవేందర్ రెడ్డి మీద అతని గుండాల మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ ప్రతాప్ రెడ్డి , సుదవ్వేణి శ్రీనివాస్ గౌడ్,వేల్పూర్ మాజీ ఉప సర్పంచ్ పిట్ల సత్యం, పిఎసిఎస్ డైరెక్టర్ భోజన్న యాదవ్, ఎక్స్ ఎంపిటిసి సుంకరి రాము, పట్కరి అశోక్ , అడ్వకేట్లు అవారి రమేష్ శంకర్ గార్లతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది







# సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 17:** తెలంగాణ లో సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల పండుగ అని నవ దుర్గ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండగ ఘనంగా నిర్వహించడం గొప్ప విషయం అని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, సిపీ సాయి చైతన్య అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని పాత కలెక్టరేట్ లో ఆనవాయితీగా నిర్వహించే బోనాల ఉత్సవాలను నవదుర్గ దేవీ ఆలయ కమిటీ చైర్మన్, టిజీఓ అద్యక్షులు అలుక కిషన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి బోనాలు తీసి, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర టిజీఓ అద్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారయణ

హాజరై బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే నవ దుర్గ దేవి ఎంతో మహిమగల అమ్మవారు అన్నారు. కోరిన కోరికలు తీరుస్తూ, పాత కలెక్టరేట్ లో ఈ ఆలయం ఉండటంతో పండగ వాతావరణం ఉండేదని అన్నారు ప్రభుత్వ ఉద్యోగులకు ధైర్యాన్ని అందిస్తూ ఒకప్పుడు చిన్నగా ఉండే అమ్మవారి ఆలయం ఆలయ కమిటీ నిర్వాహకుల కృషితో ఆలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయ విషయమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు జిల్లా కలెక్టరేట్ ఈ ప్రాంతంలో ఉండేదని తాను బదిలీపై వచ్చిన తర్వాత అధికారుల ద్వారా తెలిసిందని ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో దైవ సన్నిధిలో కలెక్టర్ కార్యాలయం అప్పుడు ఉండడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అప్పట్లో కలెక్టరేట్ ఇక్కడ ఉన్న సమయంలో ఆలయ అబివృద్ధికి పనిచేసిన కలెక్టర్లకు, ఇతర అధికారులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు అందరూ ఒక్కటిగా ఒకే కుటుంబంలా బోనాల పండగ జరూపుకోవడం సంతోషం అనిపించిందని, గత ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నటువంటి బోనాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నమన్నారు. బోనాలు అనేవి మన తెలంగాణ ఈ కార్యక్రమంలో టిజీఓ అద్యక్షులు, ఆలయ కమిటీ చైర్మన్ అలుక కిషన్, ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్, కోశాధికారి ఉమా కిరణ్, ఉపాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి, సలహాదారులు ఆకుల ప్రసాద్, సభ్యులు నెతుకుంట దాస్, జయింట్ సెక్రటరీ గంధం వెంకటేశ్వర్లు, మహిళ ఉద్యోగులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే సహించేది లేదు

### ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ఆర్మూర్ జులై 17( ప్రజాజ్యోతి)** నిబంధన ప్రకారం లేఅవుట్లలో వదిలిన పది పర్సెంట్ భూములను పరిరక్షించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, అన్నారు.గురువారం నాడు ఆర్మూర్ పట్టణంలో మున్సిపల్ కమిషనర్ తో కలిసి పది పర్సెంట్ భూములను పరిశీలించి వాటి హద్దులు గుర్తించాలని,కబ్జా అయిన భూములు, అన్యాక్రాంతం అయినా భూముల లో హద్దులు గుర్తించి బోర్డ్ పెట్టాలని మొత్తం 4ఎకరాల పైన భూమి వివిధ వెంచర్లలో గుర్తించాం అని వాటిలో చెట్లు నాటాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు,అనంతరం మామిడిపల్లి లో

అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను పరిశీలించారు నాణ్యత తో కట్టడాలు చేయాలని , పేర్కిట్ విశాఖ కాలనిలో ఇరిగేషన్ భూముల హద్దులు గుర్తించాలని అధికారులు సమన్వయంతో పని చేయాలని అసైన్డ్ భూములలో కట్టడాలకు పర్మిషన్ ఇవ్వకుండా ఉండాలని ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత కాలనీవాసులదేనని అన్నాడు ,గుండ్ల చెరువు సుందరీకరణ పనులను పరిశీలించరూ వినాయక విగ్రహాలు నిమజ్జనం సందర్భంలో విగ్రహాలు లోపలకు రావడం కష్టం అవుతుంది అని వెడల్పు చేయాలని అధికారులకు చెప్పారు,గత ప్రభుత్వం లో మినీ ట్యాంక్ బండ్ మంజూరు కావడం జరిగిందని ఏ ప్రభుత్వం అయినా ప్రజలకు మంచి చేయాలని చూస్తుందని రాజకీయం అవసరం లేదని కేవలం ఎన్నికల వరకు మాత్రమే రాజకీయమని అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, బిజెపి సీనియర్ నాయకులు కలిగోడు గంగాధర్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగిరం

### ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

### పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



**రెంజల్, జులై 17(ప్రజాజ్యోతి ):** రెంజెల్ మండలంలోని తాడిభిలోలి గ్రామంలో ఇటీవల ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ కింద మంజూరైనటువంటి సీసీ రోడ్ల కు భూమి పూజా చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కొద్దిసేపు ముచ్చటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తొందరగా పూర్తి అయ్యే విధంగా చూడాలని అధికారులకు అదేశించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయ రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ చైర్మన్ అంతి రెడ్డి రాజా రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందన్,కాంగ్రేస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్,నాగభూషన్ రెడ్డి, సాయిబాబా గౌడ్, జావిదోద్దిన్, నర్సన్న, శ్రీనివాస్, కిరణ్, రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కల్లేడి రోడ్డు .. గుంతలమయం



**ఆలూర్ జూలై 17(ప్రజాజ్యోతి)** కల్లేడి గ్రామం నుండి గాలిబ్ నగర్ వెళ్లే 3 కిలోమీటర్ల రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఏ మాత్రం కనురెప్ప మూసిన వారి పని ఖతమేన్నట్లుగా రోడ్డు తయారైంది. రోడ్డుపై ఏర్పడిన గుంతలు పగుళ్ల కారణంగా ప్రయాణం ప్రమాదంగా మారింది. మూల మలుపుల వద్ద సూచిక బోర్డు లేకపోవడంతో పాటు రోడ్ల వెంట చెట్లు భారీగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్ల మరమ్మత్తుల పనులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రోడ్డు దుస్థితిని సరిచేయాలని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన బంజారా ముఖ్య నాయకులు

**మాక్లూర్ జులై 17 (ప్రజాజ్యోతి)** ఇందూరు పట్టణంలోని పాంగ్ర లో నిర్మించబోతున్న జిల్లా బంజారా భవన నిర్మాణ పూజ కార్యక్రమానికి రావాలని అంకాపూర్ తన నివాసంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ని బంజారా ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ జిల్లా అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూలమాలలు, పుష్పగుచ్చాలు అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బంజారా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీహరి ,జిల్లా ప్రధాన కార్యదర్శి పిర్సింగ్,మాక్లూర్ మాజీ జడ్పీటీసీ లత పిర్సింగ్, సురేష్ నాయక్, రాథోడ్ రాజశేఖర్, రమేష్,మాక్లూర్ బంజారా నాయకులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో ఉన్నవారికి అండగా వినయ్ రెడ్డి

**ఆర్మూర్ జులై 17 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ పట్టణం పెర్కిట్ వాస్తవ్యులు కుంచ జయంతి,ఇటీవలే బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ సర్జరీ కోసం నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు.కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,కి విన్నవించడంతో వారు స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 2,50,000/-రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ వో సి కాపీని స్వయానా బాధిత కుటుంబ సభ్యులకు హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ ఆఫీస్ లో అందజేసిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఎల్ఓసి కాపీ ఇప్పించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపిన బాధిత కుటుంబ సభ్యులు.




# రిజర్వేషన్లపై ఉత్కంఠ

**త్వరలోనే స్థానిక సంస్థలు ఎన్నికలకు కసరత్తు**

**హైకోర్టు ఆదేశాలతో గ్రామాలు నెలకొన్న సందడి**

**తెలంగాణలో జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**గ్రామ స్థాయిలో పట్టు కోసం ఆశావహుల యత్నం**

**రిజర్వేషన్ల ఖరారు తర్వాతే స్థానం తీర్చుకోవాలని నేతల భావన**

ఎల్లారెడ్డి జూలై 17. (ప్రజా జ్యోతి)

ఓవైపు స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆరాటం మరోవైపు తమకు పట్టు ఉన్న గ్రామం వార్డు రిజర్వేషన్ ఇలా ఉంటుందన్న ఆందోళన వెరసి ఆశావహులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. మరో రెండు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యన గ్రామాల్లో చర్చ ఉప్పందుకుంది. గ్రామ పంచాయతీలతోపాటు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపైన ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలియడంతో గ్రామల్లో మండల స్థాయి నేతల వరకు దృష్టి సారించి రిజర్వేషన్లపై అంచనాల్లో నిమగ్నమయ్యారు. గ్రామపంచాయతీలో వార్డులు సర్పంచ్ల రిజర్వేషన్లు మార్పుతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. గత ఎన్నికల నాటి రిజర్వేషన్లలో కాస్త మార్పులు ఉంటుందన్న సమూలంగా మార్పులు వస్తాయా అనే చర్చ సాగుతుంది. బరిలో నిల్వాలనుకునే అభ్యర్థులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించిన, రిజర్వేషన్ అంశంపై చర్చ జోరుగా సాగుతుంది, సర్పంచ్ పదవికి బర్లో ఉండాలనుకునే నేతల్లో ఈ అందువలన ఎక్కువగా ఉంది. ఎంచుకున్న వాడు లేదా సర్పంచ్ స్థానానికి గెలిచే అవకాశం ఉన్న ఎవరికీ రిజర్వు అవుతుందో తెలియకపోవడంతో అది ఖరారు అయ్యాకే పోటీ చేయడమా కుటుంబం రంగంలోకి దించడం నిర్ణయించుకోవాలని భావనలు ఉన్నారు.

### వాయిదాలు పడుతూ వస్తున్న స్థానిక సంస్థలు

2019 ఏడదిలో కామరెడ్డి జిల్లాలో 522 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. ఆ ఏడాది ఫిబ్రవరి 2న పాలకవర్గాలు పగ్గాలు చేపట్టాయి. వీరి పదవీకాలం 2024 ఫిబ్రవరి 1న ముగిసింది. దీంతో 17 నెలల నుంచి గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుండగా రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో వాయిదా పడుతూ వస్తుంది. ఇటీవల ఓటు మూడు నెలలు ఎన్నికలు నిర్వహించాలని తీర్పు ఇవ్వడంతో గ్రామాల్లో దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి.

### మొదట ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు

కోర్టు తీర్పుతో త్వరలోనే గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగునున్నగా ప్రభుత్వం మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని తెలుస్తుంది. కామరెడ్డి జిల్లాలో మొత్తం 233 ఎంపీటీసీలు, 22 జడ్పీటీసీ స్థానాలకు 2019 మే నెలలో ఎన్నికలు జరగ్గ పాలకవర్గ గడువు తీరిపోయింది. అయితే ప్రస్తుతం జిల్లాలో కొన్ని మండలాలను పునర్విభజన చేశారు. జిల్లాలో మొత్తం 25 జడ్పీటీసీల పాత వాటితోపాటు కొత్త స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో పార్టీ గుర్తుపై ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండడంతో ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎలాగైనా గ్రామాల్లో ఎన్నికలను స్వీట్ చేసి తమ పట్టు నిలుపుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుండగా, అధికార పార్టీ వైఫల్యాలు తమకు కలిసి వస్తాయని ప్రతిపక్ష పార్టీలు తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

### రిజర్వేషన్లు చిక్కుముడి

గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ముగిశాక ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న వార్డులు సర్పంచ్ల రిజర్వేషన్ల మార్పుతో సాధ్యం కాలేదు. 2019 ఎన్నికల సందర్భంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ చట్టం 2018 ను తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం చేసిన రిజర్వేషన్ల పదండ్ల పాటు కొనసాగాలని అంటే ఈసారి కూడా అవి రిజర్వేషన్ల ప్రకారం నిర్వహించాల్సి ఉంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడంతో రిజర్వేషన్లు మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది.